గురువారం 17 అక్టోబర్ 2024 5 అనంతపురం

అనంతపురంలోని ఓ మద్యం షాపు వద్ద జరుగుతున్న అమ్మకాలు

జడివాన

◆ 11 మండలాల్లో మోస్తరు ◆ 20 మండలాల్లో చిరుజల్లులు

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం పార్థసారధి నగర్‌లో నివాసాల మధ్య నిలిచిన వర్షం నీరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుపాను ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లా అంతటా జడివాన పట్టుకుంది. బుధవారం రాత్రి వరకు ఎక్కడా భారీ వర్షమైతే నమోదవలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని మండలాల్లోనూ జడివాన కురిసింది. వర్షంతో జనం బయట తిరగాలంటే ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం నుంచి కొద్దిగా తెరపిచ్చినప్పటికీ మబ్బులు కమ్ముకునే ఉన్నాయి. తుపాను హెచ్చరికతో ప్రభుత్వం పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ఇచ్చింది. గురువారం కూడా తుపాను ప్రభావం ఉంటుందని రెండు జిల్లాల కలెక్టర్లు వినోద్‌కుమార్, టిఎస్.చేతన్‌లు తెలియజేశారు. అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని సూచించారు.

అనంతపురం జిల్లాలో మంగళవారం నాడు అన్ని మండలాల్లోనూ వర్షపాతం నమోదయింది. సగటున 11.7 మిల్లీమీటర్లు వర్షపాతం పడింది. ఇందులో అత్యధికంగా 20.2 మిల్లీమీటర్లు యల్లనూరు మండలంలో నమోదవగా, అత్యల్పంగా డీ.హీరేహాళ్‌లో రెండు మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కూడా ఒక మోస్తరు వర్షపాతం నమోదయింది. ఇందులో అత్యధికంగా కంబదూరు మండలంలో 29.8 మిల్లీమీటర్లు పడింది. కుందుర్పిలో 26.8 మిల్లీమీటర్లు, వజ్రకరూరులో 20.8 మిల్లీమీటర్లు, ఉరవకొండలో 20 మిల్లీమీటర్లు వర్షపాతం పడింది. అత్యల్పంగా బుక్కరాయసముద్రంలో మూడు మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. మొత్తం జిల్లాలో 31 మండలాలుండగా 11 మండలాల్లో ఒక మోస్తరు వర్షపాతం ఈ రెండు రోజులు నమోదయింది. 15 మిల్లీమీటర్ల నుంచి 64 మిల్లీమీటర్లలోపు పడే వర్షపాతాన్ని ఒక మోస్తరు వర్షపాతంగా వాతావరణ శాఖ లెక్కిస్తుంది. దీని ప్రకారం 11 మండలాల్లో ఈ రకమైన వర్షం పడింది. 2.5 మిల్లీమీటర్ల నుంచి 15.5 మిల్లీమీటర్లలోపు తేలికపాటి వర్షపాతంగా లెక్కిస్తారు. ఈ లోపు పడిన వర్షపాతం జిల్లాలో 20 మండలాల్లో ఉంది.

పంటలపై ప్రభావం

ఖరీఫ్ పంటలు నూర్పిడి దశకు వస్తున్న సమయంలో ఇటువంటి వాతావరణం పంటలపై ప్రభావం చూపే అవకాశాలు ఉండనున్నాయి. ప్రధానంగా కంది పంట పూత దశలో ఉంది. ఈసారి జిల్లాలో అత్యధికంగా ఒకటిన్నర లక్షల ఎకరాల్లో కంది పంట సాగై ఉంది. ఈ జడి వాతావరణంలో పూతపై తెగుళ్ల ప్రభావం ఉండే అవకాశముంది. అరటి పంటకు సిగటోమా తెగులు వచ్చే అవశాముందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దానిమ్మ పంటకు కూడా బ్యాక్టీరియా వ్యాపిస్తుందని హెచ్చరిస్తున్నారు. వీటి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు.

గుత్తిలో వర్షానికి నేల కూలిన ఇల్లు

గుత్తి : మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షాలకు పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళ రహమత్‌బీ ఇల్లు పైకప్పు నేల కూలింది. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్ పరికరాలు పాడయ్యాయని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితు రాలు కోరుతోంది.

గుత్తి మండలం చెర్లోపల్లి కాలనీలో కూలిన ఇల్లు

రూ.99 క్వార్టర్ ఉత్తిదే..!

◆ పాత బ్రాండ్లు... పాత మద్యం..
◆ ధరల తగ్గింపు ఒట్టి ప్రచారమే
◆ లిక్కర్ అమ్మకాలపై మద్యంబాబుల పెదవివిరుపు

పాత ధరతోనే ఉన్న క్వార్టర్ బాటిళ్లు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం, యల్లనూరు

గతంలో ప్రభుత్వమే మద్యం షాపులను నడిపింది. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే రూ.99కే నాణ్యమైన మద్యం ఇస్తామంటూ కూటమి ప్రభుత్వం విస్తతంగా ప్రచారం చేసింది. దీన్ని నమ్మి మద్యం ప్రియులు కూటమి ప్రభుత్వానికి గంపగుత్తగా ఓట్లు వేసి గెలిపించారు. అనుకున్నట్లుగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చెప్పినట్లుగానే గత ప్రభుత్వం తెచ్చిన మద్యం పాలసీని రద్దు చేసి పాత పద్ధతిలో టెండర్లను పిలిచి మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం బుధవారం మద్యం షాపులను తెరిచింది. రూ.99కే నాణ్యమైన మద్యం ఇస్తారని మద్యం ప్రియులంతా ఉదయం 10 గంటలకే జోరు వానలో తడుస్తూ మద్యం షాపుల వద్దకు చేరుకున్నారు. గతంలో ఉన్న బ్రాండ్లు, అదే ధరకు అమ్ముతుండటంతో నిరుత్సాహ పడ్డారు. కొత్త మద్యం పాలసీ ప్రకారం షాపులను ప్రారంభించామని, పాత స్టాకు అయిపోగానే రూ.99 క్వార్టర్ మద్యం ఇస్తామంటూ షాపుల యజమానులు చెబుతున్నారు. ధరలు తగ్గిస్తామని చెప్పి తమతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పడం ఎంతవరకు సమంజసం అంటూ మద్యంబాబులు షాపుల వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు.

బార్లలో తగ్గిన ధరలు

ప్రయివేటు మద్యం షాపుల్లో అమ్మకాలు ప్రారంభం కావవంతో ఉన్న ఫలంగా బార్ల యజమానులు ధరలను తగ్గించారు. రూ.99కే క్వార్టర్ అని ప్రచారం జరగడంతో షాపుల వద్దకు మద్యంబాబులు వెళ్లారు. దీంతో బార్ల యాజమాన్యాలు ఒక్కసారిగా క్వార్టర్ బాటిల్‌పై రూ.50 వరకు తగ్గించారు. అయితే షాపుల్లో పర్మిట్ రూములకు అనుమతి లేకపోవడంతో పాటు ధరను తగ్గించకపోవడంతో బార్లలో రద్దీ కన్పించింది.

జనావాసాల వద్ద మద్యం షాపులు వద్దు

ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి

అనంతపురం కలెక్టరేట్ : ప్రజలు నివసించే చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేయొద్దని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మద్యాన్ని నియంత్రించాలని ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వం ఖాతరు విచ్చలవిడిగా మద్యం షాపులను పెడుతోందన్నారు. రాత్రి 10 గంటల వరకు మద్యం షాపులు తెరిస్తే మహిళలు ఎన్ని ఇబ్బందులకు గురవుతారన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుడి, బడి, మహిళలు ఇబ్బంది పడే ప్రాంతాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతలో వైభవ్ జ్యువెల్లరీ షోరూం ప్రారంభం

షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు

ప్రజాశక్తి -అనంతపురం

కోస్తా ఆంధ్రా, తెలంగాణలో ప్రఖ్యాతిగాంచి వినియోగదారుల ఆధరాభిమానాలు పొందిన వైభవ్ జ్యూవెల్లర్స్ 16వ బ్రాంచ్‌ని అనంతపురంలో బుధవారం నాడు ప్రారంభించారు. రాజు రోడ్డులో ఏర్పాటు చేసిన షోరూంను అనంతపురం అర్బన్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అమిలినేని సురేంద్ర బాబు, ఏపీఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ అంజనా సిన్హా, బిజెపి యువ మోర్చా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 15 బ్రాంచీలతో వైభవ్ జ్యూవెల్లర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యువెల్లర్స్ లిమిటెడ్) గుర్తింపు పొందిందన్నారు. 16వ బ్రాంచీగా అనంతపురం నగరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇక్కడ విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణాలు, ప్లాటినం, రత్నాలు, వెండి ఆభరణాలు, పూజా వస్తువులు లభిస్తాయన్నారు. వైభవ్ సంస్థల సిఎమ్‌డి భారత మల్లికారత్నకుమారి గ్రంధి మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత శ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తత శ్రేణిలో 916 హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, హ్యాండ్ క్రాఫ్ట్, క్యూరేటెడ్, 925 స్వచ్ఛత కలిగిన ఆభరణాలను వందశాతం స్వచ్ఛతతో అమ్మకాలు చేయనున్నట్లు చెప్పారు. షోరూం ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై తరుగు తగ్గింపును ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రాముకు బంగారు ఆభరణాలు, సాధారణ వెండి వస్తువులపై తయారీ ఛార్జీలు లేకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు. షోరూం ప్రారంభం సందర్భంగా నిర్వహించిన "మన అనంతపురము గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" డ్రాలో గెలుపొందిన 10 మంది విజేతలు ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి డీలర్ గోంట్ల సుబ్బరాయుడు శెట్టి , హోల్టైమ్ డైరెక్టర్ సాయి కీర్తన గ్రంధి, సిఒఒ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్, అమరేంద్ర గ్రంధి, గోంట్ల ఉదయ్ కుమార్, కంకటాల టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్ సిఎండి కంకటాల మల్లిక్, విశాఖ పట్నం పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, వైభవ్ జెమ్స్, జ్యూవెల్లర్స్ లిమిటెడ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రఘునాథ్, జె.మనోజ్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో కాలుష్యనివారణ

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి సుదర్శనరావు

ప్రజాశక్తి -అనంతపురం

మెంబరిన్ సాంకేతిక పరిజ్ఞానంతో కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడొచ్చని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు తెలిపారు. అనంతపురం జెఎన్‌టియు కెమికల్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్‌లో ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డి అధ్యక్షతన మెంబరిన్ ప్రాసెస్ ఫర్ ఏ గ్రీన్ ఎన్విరాన్మెంట్ కరెంట్ ఛాలెంజెస్ అండ్ ఫ్యూచర్ ప్రాసిపెక్టస్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌ఛార్జి విసి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మెంబరిన్ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. దీనిపై కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశోధనలు చేయాలని సూచించారు. ఐఐసిటి హైదరాబాద్ డా॥ఎస్.శ్రీధర్ గ్లోబల్‌వార్ కార్బన్‌డయాక్సైడ్ మెంబరిన్ టెక్నాలజీపై విద్యార్థులకు సూచనలు చేశారు. రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ మెంబరిన్ టెక్నాలజీ కాలుష్యాన్ని నియంత్రిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ ఎస్‌వి.సత్యనారాయణ, కో కన్వీనర్ దిలీప్ కుమార్, ఎస్‌కెయు మాజీ రిజిస్ట్రార్ సుధాకర్ బాబు, మెకానికల్ విభాగం సీనియర్ ఆచార్యులు కె.హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న విసి సుదర్శనరావు

ఎకరాకు 50కిలోల పప్పుశనగ ఇవ్వాలి

ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎకరాకు 50 కిలోలల పప్పుశనగ విత్తనాలను సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పప్పుశనగను ఎకరాకు 40 కేజీలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొన్ని గ్రామాల్లో రైతుసేవ కేంద్రం అధికారులు ఎకరాకు 20 కిలోలే ఇస్తున్నారని చెప్పారు. వీటిపై అధికారులు స్పందించి 50కిలోలు ఇచ్చేలా చూడాలన్నారు. 90 శాతం సబ్సిడీతో ఈ విత్తనాలను ఇవ్వాలన్నారు. 2023 రబీలో అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు. సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు అందించాలన్నారు.

నేడు వాల్మీకి జయంత్యుత్సవాలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నాడు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలిపారు. వాల్మీకి జయంతి వేడులకు సంబంధించి గుత్తి రోడ్డు మార్కెట్‌యార్డ్ పక్కన ఉన్న బళ్లా కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభ, పాతూరు పవర్ ఆఫీస్ దగ్గర ఉన్న వాల్మీకి విగ్రహం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర సంచాలకులు, బిసి వెల్ఫేర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జునతో కలిసి బుధవారం పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకలకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవితతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బిసి-ఏ అడ్మినిస్ట్రేటివ్ సపోర్టింగ్ యూనిట్ ఉమాదేవి, జిడిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్య, అనంతపురం అర్బన్ తహసీల్దార్ హరికుమార్, జిల్లా పరిషత్ సిఇఒ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు : మేయర్

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని మేయర్ మహమ్మద్ వసీం సలీం తెలిపారు. మేయర్ బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దున పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫాగింగ్ పెంచాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని మారుతీనగర్‌లో డెంగీ కేసు నమోదైన నేపథ్యంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్‌ఒ విష్ణుమూర్తిలను ఆ ప్రాంతానికి పంపి అక్కడ ఫాగింగ్, శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షం నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా కాలువల్లో వ్యర్థాలు తొలగించాలని సూచించారు. నగరంలో ఏ ఒక్క ప్రాంతంలో ఇళ్లలోకి వర్షం నీరు చేరాయన్న ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా పరిష్కరించాలన్నారు. సచివాలయం సిబ్బంది మీ పరిధిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్ సైఫుల్లా, ఎంహెచ్‌ఒ విష్ణుమూర్తి, డిఈలు చంద్రశేఖర్, ద్రాక్షాయణి, తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

ఎడిఎ ఎం.రవి

ప్రజాశక్తి -అనంతపురం

జిల్లాకు 1340 మెట్రిక్ టన్నుల క్రిబ్ కో కంపెనీ డిఎపి ఎరువులు ప్రసన్నాయపల్లి రైల్వేరేఖ్ పాయింట్‌కు బుధవారం చేరాయని అనంతపురం ఏడీఏ ఎం.రవి తెలిపారు. వీటిని పరిశీలించి కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ సూచనలు మేరకు 50 శాతం డీఏపీ ఏపీ మార్క్‌ఫెడ్‌కు మిగిలిన 50 శాతం స్థాక్‌ను ప్రయివేటు డీలర్లుకు సరఫరా చేస్తామన్నారు. ప్రయివేటు ఎరువుల డీలర్లు ఎమ్మార్పీ ధరకు మించి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎరువులను పరిశీలిస్తున్న ఎడిఎ ఎం.రవి

సాగునీటి ప్రాజెక్టులపై పాలకుల నిర్లక్ష్యం

◆ హంద్రీనీవా ఆయకట్టుకు నీరివ్వలేక బీడుగా భూములు
◆ మద్యంపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదా..?
◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్
◆ 2వ రోజు కొనసాగిన సాగునీటి కోసం సిపిఎం బస్సుయాత్ర

జీడిపల్లి కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, బెళుగుప్ప

జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టులపై పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. అనంతపురం జిల్లాలో సాగునీటి కోసం సిపిఎం చేపట్టిన బస్సుయాత్ర 2వ రోజు బుధవారం నాడు కళ్యాణదుర్గం, ఉరవకొండ, వజ్రకరూరు, ఉరవకొండ, గుంతకల్లు మండలాల్లో కొనసాగింది. ఉరవకొండ మండల పరిధిలోని వై.రాంపురం, కౌకుంట్ల, రాకెట్ల, ఆమిద్యాల, మోపిడి, చిన్న ముష్టూరు గ్రామాల మీదుగా హంద్రీనీవా కాలువను, వజ్రకరూరు మండల పరిధిలోని రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పరిశీలించారు. బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి, రామసాగరం, జీడిపల్లి గ్రామాల్లో సాగునీటి కాలువలు, జీడిపల్లి రిజర్వాయర్ పంప్‌హౌస్‌ను పరిశీలించారు. జీడిపల్లి రిజర్వాయర్ ద్వారా జిల్లాకు సాగునీరు అందించే శిలాఫలకం పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితిని చూసి సిపిఎం నాయకులు విస్మయం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

సాగునీటి కాలువలపై అశ్రద్ధ : రాంభూపాల్

జిల్లాలో సాగునీటి కాలువలపై పాలకుల అశ్రద్ధ ప్రతి చోటా కన్పిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ విమర్శించారు. బొమ్మనహాల్ మండలం పరిధిలోని ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ కట్టాలని 14 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసినా, ఇప్పటివరకు దానిని పూర్తి చేయలేదంటే పాలకులకు జిల్లా సాగునీటిపై ఏపాటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. తుంగభద్ర కాలువ ఆధునీకరణ పనులను కర్నాటక ప్రభుత్వం పూర్తి చేసుకున్నా, ఆంధ్ర ప్రభుత్వం దాని గురించి పట్టించు కోలేదన్నారు. కాలువ 84 కిలోమీటర్ల ఆధునీకరణ పనులను 15 సంవత్సరాలు కావస్తున్నా పాలకులు పూర్తి చేయలేదన్నారు. పాలకులు, అధికారులు స్పందించి ఆధునీకరణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హంద్రీనీవా కాలువల పరిస్థితి అదేలాగా ఉందన్నారు. ఈ కాలువ కింద దాదాపు 2,09,180 ఎకరాల ఆయకట్టుగా నిర్ణయించినా ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా నికరంగా సాగునీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ సంవత్సరం శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయిలో నిండినా సకాలంలో పాలకులు నీటిని తీసుకురాలేదన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తోడుకోవడానికి అవసరమైన విద్యుత్ బిల్లులను ప్రభుత్వం కట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండడం విచారకరం అన్నారు. పీఏబీఆర్ డ్యాం కుడి కాలువకు నీరు ఇచ్చి 49 చెరువులను నింపాలన్నారు. జిల్లాలో తాగునీటి పథకాలకు ప్రతి సంవత్సరం హంద్రీనీవా ద్వారా పది టిఎంసిల కేటాయించాలన్నారు. సాగునీటి సమస్యలపై ప్రధాన రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మాత్రమే ఆ పార్టీల నాయకులకు జిల్లాలో రైతులు, ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు నాయకులకు గుర్తుకు రావాని ప్రశ్నించారు. జిల్లాకు సంబంధించిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న నేపథ్యంలో జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, నాగమణి, అచ్యుత్‌ప్రసాద్, ఆయా మండలాల సిపిఎం నాయకులు రంగనాథ్, రఘు, మధుసూదన్, రంగారెడ్డి, విరూపాక్షి, జ్ఞానమూర్తి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మల్లికార్జున స్వామి, ప్రజానాట్య మండలి కళాకారులు శ్రీనివాసులు, పుల్లయ్య, హామాలి యూనియన్ నాయకులు రామచంద్ర, రాజు,ఈశ్వర్,భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు సిద్ధప్ప, అశోక్, రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, అరవింద్, గణేష్, డి.శ్రీనివాసులు, మారుతి ప్రసాద్, కసాపురం రమేష్ పాల్గొన్నారు.

మద్యంపైనే పాలకుల శ్రద్ధ

పాలకులకు మద్యం షాపుల నిర్వహణపై ఉన్న మోజు రైతులు, ప్రజా సమస్యలపై లేదాని రాంభూపాల్ ప్రశ్నించారు. జిల్లాలో బిజెపి నాయకునికి ఐదు మద్యం షాపులు రావడాన్ని ఆ పార్టీ నాయకులు అదృష్టంగా భావించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల కళ్యాణదుర్గంలో లాటరీ ద్వారా ఓ వ్యక్తికి మద్యం షాపు దక్కితే అధికార పార్టీ నాయకులు అధికారుల సాయంతో అతని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజారంజక పాలన అందిస్తామని చెప్పిన కూటమి నాయకులు ప్రస్తుతం చేస్తున్న పనులు సిగ్గుచేటుగా ఉన్నాయని విమర్శించారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : ఎంపి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గార్లదిన్నె

సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

టిడిపితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం వారు మండలంలోని ముంటిమడుగు, కొత్తపల్లి గ్రామాల్లో రూ. 49.5 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినా వాటిని నెరవేర్చకుండా తుంగలో తొక్కారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సిఎం చంద్రబాబు ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. జగన్ ప్రభుత్వంలో వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తొందరలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. దీపావళికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, అయినా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, టిడిపి నాయకులు గేట్ కృష్ణారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బోలె పాండు, సుధాకర్‌రెడ్డి, గుత్తా హరి, చల్లా నాగరాజు, పుల్లన్న, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు సునీత, దగ్గుపాటి భేటీ

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సునీత, దగ్గుపాటి

అనంతపురం నగరంలోని 'పరిటాల' నివాసంలో బుధవారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు అనంతపురం నగరంతో పాటు రూరల్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి స్వగ్రామం బండమీదపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

ఎమ్మెల్యేని కలిసిన జడ్పీ సీఈవో

ఎమ్మెల్యే దగ్గుపాటికి బొకే ఇస్తున్న జడ్పీ సీఈవో

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌ను బుధవారం జడ్పీ నూతన సీఈవో వెంకట సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. వారు అంశాలపై చర్చించారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ సందర్శించారు. కమిషనర్ భోజనం నాణ్యత, సౌకర్యాలను పరిశీలించారు. అలాగే నాణ్యతపై ప్రజలను ఆరా తీశారు.

22న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

రాయదుర్గం : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 22వ తేదీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఐటిఐ, డిప్లొమో, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పాల్గొనవచ్చు అన్నారు. వివరాలకు 91829 20381 ఫోన్ చేయాలన్నారు.

నేడు ఆర్టీసీ డయల్ యువర్ డిఎం

రాయదుర్గం : ఈ నెల 17వ తేదీ 'డయల్ యువర్ డిఎం' కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కె.సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు గురువారం సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల మధ్యలో 99592 25863 నెంబర్‌కు ఫోన్ చేసి ఆర్టీసీ సేవలకు సంబంధించి సూచనలు, సలహాలు, ఫిర్యాదులు చేయవచ్చున్నారు.

విద్యుత్ స్తంభాలను తాకొద్దు

పుట్లూరు : వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ సంబంధిత పరికరాలకు దూరంగా ఉండాలని ట్రాన్స్‌కో ఏఈ విజయ్ సూచించారు. పుట్లూరులో బుధవారం ఆయన ప్రజలు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ప్రధానంగా తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టు కోవద్దన్నారు. తడిసిన చేతులతో ఇళ్లు, పొలాల్లో విద్యుత్ స్విచ్‌లు, స్టార్టర్లు, మోటార్లు, విద్యుత్ లైన్‌కు తగిలే చెట్లను ముట్టుకోరాదన్నారు. దుస్తుఉలు ఇనుప తీగలపై ఆరవేయవద్దన్నారు. విద్యుత్ లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే ఆ శాఖ అధికారులకు తెలపాలన్నారు.

వర్షాలపై సమీక్ష

నార్పల : మండలంలోని గూగూడు గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎంపీడీవో గంగావతి సందర్శించి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం తుఫాన్ ప్రభావంపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సచివాలయ ఉద్యో గులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు ఫోన్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. సమా వేశంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రంజిత్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే

గుత్తి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎపి ఎంఎఎస్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ ఆర్.లక్ష్మీదేవి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఎంఎం శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే

ఎస్పీ జగదీష్‌ను కలసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం రూరల్ : జిల్లా ఎస్పీ జగదీష్‌ను బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, యువ నాయకుడు రిచి అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, చోరీల నియంత్రణకు పోలీస్ యంత్రాంగం మరింత అప్రమత్తంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరారు.

మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయ నిర్వహణపై నీలినీడలు..!

పెచ్చులూడుతున్న పైకప్పు.. చిన్నపాటి వర్షానికే కారుతోన్న గదులు.. విధులకు ఆటంకం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్వహణను గాలికి వదిలేశారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. నగరంలో బుధవారం కురిసిన చిన్నపాటి వర్షానికే టౌన్ ప్లానింగ్ విభా గంలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల గదులు కారడం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఛాంబర్ ముందు కారిడార్‌లో పెచ్చులు ఊడి పడడమే ఇందుకు నిదర్శనం. దరిమిలా ఉద్యోగులు విధులు నిర్వహించేందుకు ఆటంకం కలుగుతోంది. గదులు కారుతుం డడంతో టౌన్ ప్లానింగ్ విభాగంలో కంప్యూటర్లు తడవ కుండా ప్లాస్టిక్ కవర్లతో కప్పి ఉంచారు. సూపరింటెండెంట్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఛాంబర్‌లు సైతం కారుతుండడంతో వారు నీరు పడని చోట కుర్చీలు వేసుకొని విధులు నిర్వహిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని సూపరింటెండెంట్, గుమస్తాలు కూర్చొనే గదిలోకి సైతం నీరు చేరడంతో నీటిని బయటకు ఎత్తిపోశారు. దీంతో ఆ విభాగం సిబ్బందితో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఇదిలా ఉండగా కార్పొరేషన్‌లో పది రోజుల క్రితం మేయర్ ఛాంబర్ కూలిపోవడంతో ఆయన అదనపు కమిషనర్ గదికి ఛాంబర్‌ను మార్చుకున్న విషయం తెలిసిందే. కార్యాలయంలో ముఖ్యుల ఛాంబర్లు, కారిడార్ల మరమ్మతుల నిమిత్తం పలుమార్లు టెండర్లు నిర్వహించినా పనులు చేయడానికి

వర్షానికి కారడంతో గదిలో చేరిన నీరు

కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. దీనికి ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అనుచరులు నిర్దేశించిన వారు మాత్రమే టెండర్లు వేయాలని కాంట్రాక్టర్లకు సూచించ డమే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. కార్యాలయ నిర్వహణ అధికారి ఆయా పనులకు ప్రతిపాదించిన అంచనాలను సైతం కుదించడం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవటానికి మరో కారణంగా పేర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యాలయ సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

సిపిఎం బస్సుయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

సిపిఎం బస్సుయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, నాయకులు

జిల్లాలో జలవనరుల అభివృద్ధి పనులు, సాగు, తాగు నీటి సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం బుక్కరాయ సముద్రంలో బస్సుయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. నల్లప్ప మాట్లాడుతూ పిఎబిఆర్ కుడికాలువ ద్వారా సిద్దరాంపురం, ఏడావులపల్లి, దుర్గం, బి.పప్పూరు చెరువులను నింపాలని కోరారు. బస్సుయాత్ర ఈ నెల 18వ తేదీ మండలంలోని వెంకటాపురం, రెడ్డిపల్లి, కొర్రపాడు మీదుగా సాగుతుందన్నారు. 21వ తేదీ కలెక్టరేట్ వద్ద వద్ద మహాధర్నా ఉంటుందన్నారు. 'జాతీయ ఇరిగేషన్ కమిషన్, జయతి ఘోష్ కమిషన్, స్వామినాథన్ ఫౌండేషన్, ఐసిఎఆర్ న్యూ ఢిల్లీ కమిటీ నివేదికలు, సూచనలను అమలు చేయాలన్నారు. పాలకుల విధానాలు మారాలి అన్నారు. జిల్లాలో నీటివనరుల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, నాయకులు సంజీవరెడ్డి, నెట్టికంటయ్య, పుల్లయ్య, సుబ్బరాయుడు, నాగరాజు, వేణుగోపాల్, రాజు, హనుమంతు, చిన్న ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

గుత్తి : హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి ఆయకట్టు భూములకు సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.నిర్మల డిమాండ్ చేశారు. పట్టణంలోని జెడ్.వీరారెడ్డి భవనంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర జలాశయానికి నూతన గేట్లును అమర్చాలన్నారు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ పనులను తక్షణమే చేపట్టాలన్నారు. శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు.

సాగునీటి సాధనకై సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా బస్సుయాత్ర కొనసాగుతుందన్నారు. 21వ తేదీ కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యు.మల్లికార్జున, సి.రమేష్, ఎస్.రేణుక, రేవతి, కవిత పాల్గొన్నారు.

ఆత్మకూరు : సాగునీటి సాధనకై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్లను బుధవారం మండలంలోని పడ్డిపల్లి, తలుపూరు గ్రామాల్లో సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ 'సాగునీటి సాధనకై పోరాడుదాం.. కరువు నుంచి కాపాడుకుందాం' నినాదంతో జిల్లా వ్యాప్తంగా బస్సుయాత్ర ప్రారంభించారన్నారు. ఈ నెల 19వ తేదీ తలుపూరు, వడ్డుపల్లిలో సాగు బస్సుయాత్రలో రైతులు, కూలీలు, పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య, కృష్ణమ్మ, లక్ష్మీదేవి, నీలావతి, రాము, శ్రీనివాసులు, ఎరికలప్ప, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచి చొరవతో వర్షంనీరు తొలగింపు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ బిసి కాలనీ (కొత్తూరు)లో వర్షం నీరు నిలిచింది. ఈ కాలనీ లోతట్టు ప్రాంతం కావడంతో వర్షం నీరు ఎక్కువై ఇళ్లల్లోకి చేరే స్థాయికి చేరింది. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న సర్పంచి సందీప్ కుమార్ ఆగమేఘాల మీద జెసిబి సాయంతో వర్షం నీటిని తొలగించే పనులు చేపట్టారు. ఎట్టకేలకు చిన్న కాలు వ మార్గం గుండా వర్షం నీటిని పంట పొలాల వైపు తరలించడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకు న్నారు. గామస్తులు సర్పంచి సందీప్ కుమార్‌కు అభినందించారు. సర్పంచి వెంట ఉపసర్పంచి గోపాల్, ఎస్ఎంసి ఛైర్మన్ మల్లికార్జున, నాయకులు రాము, గౌనూరురెడ్డి, నాగేంద్ర, పద్మనాభం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని కూరగానపల్లి గ్రామ సమీపంలో హెచ్ ఎల్‌సి కాలువ 28వ డిస్ట్రిబ్యూటరీ వద్ద కూరగానపల్లి, నడిమిదొడ్డి, వెంకటాపల్లి గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు గత శనివారం రాత్రి సాగు, తాగునీటి విషయమై తీవ్రస్థాయిలో వాగ్వాదం చేసుకున్నారు. ఆ సమయంలో కొందరు వ్యక్తులు స్థానిక ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని, లేనిచో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ప్రగతికి అండ 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-పామిడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమం గ్రామాల్లో ప్రగతికి అండ అని కూటమి పార్టీల నాయకులు కొనియాడారు. మండలంలోని దేవరపల్లి గ్రామంలో బుధవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఎంపీడీవో తేజోష్న మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. దేవరపల్లిలో రూ. 20 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ కృష్ణ కుమార్, పంచాయతీ సెక్రటరీ మునీంద్ర, వీఆర్వో సునీతబాయ్, ఎపిఒ మల్లేశ్వరి, సర్పంచి సూర్య నారాయణ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎపిఒ పుష్పావతి తెలిపారు. మండలంలోని దురదకుంట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎపిఒ, టెక్నికల్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. డ్రెయినేజీ కాలువలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో గురుప్రసాద్, లక్ష్మణ్, దొన తిమ్మప్ప, చిన్నమల్ల, జి.శశికాంత్, వై.శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని గూగూడు, బండ్లపల్లి, కేశేపల్లి గ్రామాల్లో వర్షంలోనే అధికారులు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. గూగుడులో ఎంపీడీవో గంగావతి, కేశేపల్లిలో ఈవోఆర్‌డి శైలజ రాణి, బండ్లపల్లిలో ఉపాధి హామీ ఎపిఒ ఎర్రమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. బండ్లపల్లిలో రూ. 20 లక్షలతో 5 సీసీ రోడ్లు, కేశేపల్లిలో రూ. 18.6 లక్షలతో 3 సీసీ రోడ్లు, గూగూడులో రూ. 12.7లక్షలతో 3 సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బండ్లపల్లి-వెంకటనారాయణమ్మ, గూగూడు-రమణకుమారి, కేశేపల్లి-రామాంజనేయులు, బండ్లపల్లి ఎంపీటీసీ శంకర్‌యాదవ్, రాజారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నార్పలలో భూమిపూజ చేస్తున్న ఎంపిడిఒ

పుట్లూరు : మండలంలోని గంగరాజుకుంట, కుమ్మనమల, చెర్లోపల్లి పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అలివేలమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్, ఏపీవో చెన్నకేశవులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉరవకొండ : జాతిపిత గాంధీజీ కలలుగన్న విధానంలో గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచి తిప్పారెడ్డి తెలిపారు. విడపనకల్లు మండలంలోని వేల్పుమడుగు గ్రామ బిసి కాలనీలో రూ. 13 లక్షలతో సీసీ రోడ్లకు సర్పంచి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

శింగనమల: ఎంపీడీవో నిర్మలకుమారి ఆధ్వర్యంలో మండలంలోని శోధనపల్లి రూ. 6 లక్షలు, పెద్దమట్లగొందిలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు అట్టే రామాంజనేయులు, సర్పంచి పార్నపల్లి రమేష్, శివారెడ్డి, ఏకిల ఆదినారాయణ, పేట ప్రసాద్‌రెడ్డి, అనిల్, ఆదిరెడ్డి, ఆంజనేయులు, ఆదినారాయణ, సురేంద్రబాబు, చిన్న పుల్లయ్య, రమణయ్య, గురుమూర్తి, టి.వీరాంజ నేయులు, బాల నారాయణస్వామి, ఉపేంద్ర ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని కొర్రపాడు గ్రామ పంచాయతీలో ఎంపిడిఒ జైసాల్మన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి దాసరి సునీత హాజరయ్యారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బిఎన్.శ్రీదేవి, తహశీల్దార్ పుణ్యవతి, పంచాయతీ సెక్రటరీ కొర్రపాడు ఆదినారాయణ, గంగా ధర్, సోమశేఖర్, బుల్లే నారాయణస్వామి, సచివాలయ ఇంజినీరింగ్, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కెవికె కోఆర్డినేటర్ చిన్నరాయుడు, శాస్త్రవేత్త శిరీష తెలిపారు. కెవికె సమీపంలో సాగుచేసిన ఆముదం పంటను బుధవారం వారు పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అధిక వర్షాల కారణంగా పంటలకు తెగులు సోకే అవకాశం ఉందని, నివారణ మందులు వాడాలని సూచించారు. అలాగే శాస్త్రవేత్త శిరీష గొర్రెలకు టీకా వేసి, ఈ సీజన్లో గొర్రెలకు సోకే రోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాల కారణంగా పంటలకు పిచికారి చేసే కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. వర్షం నిలిచిన రెండు మూడు రోజులు తర్వాత పంట పొలాలను పరిశీలించి తెగుళ్ల నివారణకు రసాయనిక మందులు పిచికారి చేయాలని సూచించారు. రైతులతో పాటు గొర్రెలు, మేకలు, పశువుల పెంపకం దారులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటిస్తే దిగుబడి ఆశాజనకంగా వస్తుందని తెలిపారు.

ఆముదం పంటను పరిశీలిస్తున్న కెవికె కోఆర్డినేటర్ చిన్నరాయుడు

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

e- PROCUREMENT - Tender Notice

1	Tender Notice No.	115 to 117/2024-25/ General Funds /TO
2	Name of the work	Providing of B.T. Patches in Anantapuramu Municipal Corporation
3	Estimate Cost Ranging	Rs.7.50 Lakhs to Rs.9.00 Lakhs
4	Number of Tenders	3 Number of works
5	Bid document download Starting Date	17-10-2024 @ 10.30 AM
6	Bid document ending Date	21-10-2024 @ 5.00 PM

Note : The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

Sd/- Commissioner
Anantapuramu Municipal Corporation.

అక్క మృతిపై తమ్ముడు ఫిర్యాదు

పుట్లూరు : మండలంలోని కొండాపురం గ్రామంలో ఉన్న పవిత్ర హోటల్‌లో కర్నాటకకు చెందిన సంగీత(21) పని చేస్తుండేది. ఆమె జ్వరంతో బాధపడుతూ తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత మంగళవారం మృతి చెందింది. సంగీతకు భర్త నాగరాజు, మూడేళ్ల కూతురు ఉన్నారు. సంగీత మృతి చెందిన సమాచారం కర్నాటక లోని బీదర్ జిల్లా దుబల్ గుండిలో ఉండే వారి బంధువులకు తెలిసి బుధవారం తాడిపత్రికి చేరుకు న్నారు. సంగీత తమ్ముడు సునీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. తహశీల్దార్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.1516/2023
Between:
Canara Bank (Rep by its authorized Officer, D.Venkata Subbaiah, Branch Manager, Canara Bank, Repthadu Branch, Anantapuramu Dist.) ...Plaintiff
And
Devarinti Prasad Reddy ...Defendant
NOTICE TO DEFENDANT
To.
Devarinti Prasad Reddy, S/o.Devarinti Ranga Reddy, R/at.D.No.1-806, Rudrampeta, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం **28-10-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : ANANTHAPUAMU.
I.A.669/2024 in A.S. /2024
Between:
Y.Mohan Reddy ...Petitioner/Appellant
AND
P.Rama Lakshmaiah ...Respondent/Respondent
NOTICE TO RESPONDENT
To.
P.Rama Lakshmaiah, S/o.P.C.Pullaiah, D.No.17-925, Venugopal Nagar, Ananthapuramu.
పై దావానందలి అర్జీదారుడు దాఖలు చేసిన పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పైదావా **25-11-2024వ** తేది నాటికి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు **25-11-2024వ తేది ఉదయం 10 గం॥ 30 ని॥లకు** మీరు స్వయంగా కాని, న్యాయవాది ద్వారా కాని పై కనపరచిన కోర్టు నందు హాజరు కావలయునని తెలియజేయడమైనది. అట్లు మీరు హాజరు కాని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
S.ABDUL RASOOL
S.MOHAMMAD IQBAL,
Advocates, Ananthapuamu,

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTAPURAMU
O.S.No.1431/2023
Between:
Canara Bank (Rep by its authorized officer, M.Ramesh, Branch Manager, Canara Bank, Singanamala Branch, ...Plaintiff
And
P.Lakshmi Narayana Reddy and another ...Defendants
NOTICE TO DEFENDANT No.2
D2: T.Ramanjaneyulu, S/o.T.Linganna, Residing at Guruguntla Village, Narpala Mandal, Anantapuramu District.
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం **04-12-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
I.A.No.308/2023 in I.A.No.99/2022 in O.S.No.132/1985 and I.A.No.310/2023 in I.A.No.99/2022 in O.S.No.132/1985
Between:
1.V.Sankara Rao (Died) by L.Rs
2.V.Raghu
3.V.Nirmala Bai ...Petitioners
AND
V.Mohan Rao and Others ...Respondents
NOTICE TO RESPONDENT NO.11
To.
D.Vinoda, D/o.Late V.Chinnu Rao, W/o.D.Madhusudhana Rao, age 65 Yrs, Hindu, residing at Obulapuram, Railway Quaters, Rayadurg, Ananthapuramu District.
పై నెంబరు దావాలోని వాదులు పై తెలిపిన I.A.No.308/2023 V.గుండూరావు (R5) (Died) by L.Rs. R15,R16 వారసులను చేర్చుటకు గాను పిటీషన్ వేసినారు. అదే విధంగా I.A.No.310/2023 V.రామచంద్రారావు (R3) (Died) by L.Rs.R18 వారసుడును చేర్చుటకు పిటీషన్ వేసినారు. పైన తెల్పిన పిటీషన్‌లలో 11వ ప్రతివాది అయిన డి.వినోద హాజరు నిమిత్తం పై కోర్టు వారు **23-10-2024**వ తేది నాడు వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల పైకేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియచేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
M.RAMU, Advocate,
Ananthapuamu, Cell: 9441241322

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.202/2023
Between:
Canara Bank (Rep by its authorized officer, T.Venkat Reddy, Branch Manager, Canara Bank, Clock Tower Branch, Anantapuramu) ...Plaintiff
And
D.Krishna and another ...Defendants
NOTICE TO DEFENDANT No.1 and 2
D1: D.Krishna, S/o.Late, D.Adinarayana, R/at.D.No.17-878, Neeruganti Street, Anantapuramu.
D2: P.Anil Kumar, S/o.Late P.Krishna Murthy, R/at.D.No.12/75, 1st Floor, Sri Nilayam, Zero Coss, Sai nagar, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం **18-11-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTAPURAMU
O.S.No.949/2023
Between:
Canara Bank (Rep by its authorized officer, Anke kiran kumar, Sr.Manager, Canara Bank, SME Branch, Rama Nagar, Anantapuramu) ...Plaintiff
And
M/s.Elite Eco Products, Rep by its Prop.Ayyavala Padma and another ...Defendants
NOTICE TO DEFENDANT No.1 and 2
D1: M/s.Elite Eco Products, Rep by its Prop.Ayyavala Padma, W/o.Manohara Rama Chandrappa, R/at.D.No.28/6/547, Housing Board, Anantapuramu.
D2: A.Naveen Chandra, S/o.Ayyavala Rama Chandrappa, R/at.PlatNo.601, Nanditha Towers, Bhagya Nagar Colony, Near Sai Baba Temple, KPHB Colony, Kukatpally, Hyderabad.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం **05-12-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) ANANTAPURAMU
O.S.No.268/2024
Between:
Canara Bank (Rep by its authorized officer, T.Venkata Reddy, Branch Manager, Canara Bank Main Branch-II, Anantapuramu) ...Plaintiff
And
K.Neeraja and another ...Defendants
NOTICE TO DEFENDANT No.1 and 2
D1: K.Neeraja, W/o.K.Sudhakar, R/at.D.No.18/808, Neeruganti Street, Anantapuramu.
D2: K.Sudhakar, S/o.K.Lakshmaiah Achari, R/at.D.No.18/808, Neeruganti Street, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం **14-11-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.277/2023
Between:
Canara Bank (Rep by its authorized officer, T.Venkata Reddy, Branch Manager, Canara Bank, Clock Tower Branch, Anantapuramu) ...Plaintiff
And
Vadla Venkatesh and Others ...Defendants
NOTICE TO DEFENDANT No.1 and 3
D1: Vadla Venkatesh, S/o.Vadla Sree Rama Murthy, R/at.H.No.1-1-700, R.K.Nagar, Anantapuramu.
D3: S.Sesha Phani Rao, S/o.S.Krishna Murthy, R/at.H.No.4-122, 2nd Road, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం **28-10-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.1854/2023
Between:
Canara Bank (Rep by its authorized Officer, Rathod Nagnath, Branch Manager, Canara Bank, Chiyyedu Branch, Anantapuramu) ...Plaintiff
And
Manla Obulapathi and another ...Defendants
NOTICE TO DEFENDANT No.2
To.
D2: M.Gopal, S/o.M.Obulappa, R/at.Danduvaripalli Village, Bukkaraya Samudram Mandal, Anantapuramu District.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం **18-11-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S.No.233/2024
Between:
Canara Bank (Rep by its authorized officer, Y.Obula Reddy, Branch Manager, Canara Bank, Old town Branch, Anantapuramu) ...Plaintiff
And
M/s.Raja Rajeshwari Mahila podupu Sangam, Rep. by its members B.Malathi, President and Others ...Defendants
NOTICE TO DEFENDANT No.2 and 8
D2: C.Hussain Bee, W/o.Khaseem, R/at.D.No.28-1-563B, Buddappa Nagar, Anantapuramu.
D8: N.Sunkamma, W/o.N.Raju, R/at.D.No.28-1-546B, Buddappa Nagar, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం **28-10-2024వ తేది ఉదయం 10.30** గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
కె.రమేష్‌బాబు, అడ్వకేటు,
అనంతపురము. సెల్: 93985 49442.

వంకల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భారీ వర్షాల దృష్ట్యా అనంతపురం నగరంలోని నడిమి వంక, మరువ వంకలు, డ్రెయినేజీల్లో పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలోని మొదటి రోడ్డు శ్రీ పొట్టిశ్రీరాములు పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పునరావాస కేంద్రం ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. అనంతరం నగరంలోని ఆరవ రోడ్డు, కైలాసం రోడ్‌లో ఉన్న నడిమి వంక, సోమనాథ్ నగర్, తపోవనం బైపాస్, యువజన కాలనీ, కొవ్వూరు నగర్ బైపాస్‌లో నడిమి వంక, డా॥బిఆర్.అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న డ్రెయినేజీల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నడిమివంక, మరువ వంకలు, డ్రెయినేజీల్లో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఆర్డీవో వసంత బాబు, తహాశీల్దార్ హరికుమార్, నగరపాలక సంస్థ ఎస్ఇ భాస్కరరావు, ఈఈలు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మూర్తి, ఏఈలు పాల్గొన్నారు.

పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్ వేగవంతం చేయాలి : కలెక్టర్

పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్ రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో నిలవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పిఎసిఎస్ (ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలు)లలో కంప్యూటరైజేషన్ ప్రక్రియపై ఆర్డీవోలు, డిఎల్డిఒలు, డిసిఒ, డిఎల్సిఒ, పిఎసిఎస్ సీఈవోలు, సూపర్వైజర్లు, ఆడిటర్స్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్ ప్రక్రియను నవంబర్ 1వ తేదీ నాటికి 100 శాతం పూర్తి చేసేలా క్షేత్రస్థాయి అధికారులు సీరియస్‌గా పని చేయాలన్నారు. పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్‌లో రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలపాలని, ఇందుకోసం లక్ష్యానికి అనుగుణంగా కంప్యూటరైజేషన్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. జిల్లాలో కంప్యూటరైజేషన్‌లో వెనుకబడి ఉన్న ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలను ఆర్డీవోలు, డిఎల్డిఓలు, ఎంపిడిఒలు తనిఖీలు చేయాలన్నారు. అధికారులు ఎవరూ నిర్లక్ష్యానికి తావివ్వరాదన్నారు. కంప్యూటరైజేషన్‌ను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సహకార సంఘాల్లోని సభ్యులందరూ వారి ఆధార్ కార్డును, కేవైసీని సిఈఓకి ఇచ్చి సహకరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఒ అరుణ కుమారి, డిఎల్సిఓ ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి సిఈఓ సురేఖారాణి పాల్గొన్నారు.

మరువవంకను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

రైఫిల్ షూటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులతో అనంతరాముడు

రైఫిల్ షూటింగ్‌లో 'అనంత లక్ష్మి' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

ఎపి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడీ పోటీల్లో ప్రతిభ చాటిన 'అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్' విద్యార్థులను బుధవారం పాఠశాల ఛైర్మన్ అనంతరాముడు అభినందించారు. రైఫిల్ షూటింగ్‌లో అండర్-14, 17, 19 విభాగాల్లో జిల్లా తరపున 'అనంత లక్ష్మి' స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో 10 మీటర్స్ రైఫిల్ షూటింగ్‌లో బి.రిత్విక్‌సాయి, చరణ్‌రెడ్డి, టి.రితిక, అండర్-17 విభాగంలో బి.కౌశిక్‌సాయి, చరణ్‌రెడ్డి, ప్రజ్ఞ, అండర్-19 విభాగంలో శ్రీజరెడ్డి ప్రతిభ చాటారన్నారు. వీరు ఈ నెల 19, 20, 21 తేదీల్లో రాజమండ్రిలో జరిగే రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రమేష్ నాయుడు, సీఈఓ నరసింహారావు, కోచ్ నవీన్‌చౌదరి పాల్గొన్నారు.

మునిరాజును సత్కరిస్తున్న ఎస్పీ, పోలీసు సిబ్బంది

మునిరాజ సేవలు అభినందనీయం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురం ఏఆర్ పోలీసు విభాగంలో ఏఆర్ డీఎస్పీగా జి.మునిరాజ అందించిన సేవలు మరువలేనివని ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న జి.మునిరాజను బుధవారం సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఎఆర్ విభాగం సిబ్బంది, అధికారులను సమన్వయం చేసుకుని ఇటీవల జరిగిన ఎన్నికలు, ప్రముఖుల బందోబస్తు, ఇతర విధులను మునిరాజు సమర్థవంతంగా నిర్వహించారన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మునిరాజును పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డివి.రమణమూర్తి, ఏఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, కళ్యాణదుర్గం డీఎస్పీ రవికుమార్, పిసిఆర్ సిఐ దేవానంద్, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-యల్లనూరు

మండల పరిధిలోని చిలమకూరు చిత్రావతి నది వద్ద ఇసుక రీచ్ వద్దంటూ గ్రామస్తులు మంగళవారం నాడు అధికారులను అడ్డుకుని నిరసన తెలిపిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ బుధవారం రీచ్ ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తులతో మాట్లా డారు. 2021లో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతం కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు వదలడంతో చిలమకూరు గ్రామంలోకి వరద నీరు చొచ్చుకుని వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే మరింత ప్రమాదం ఉంటుందన్నారు. గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న జెసి ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ రామప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో మైనింగ్ ఎడి ఓబుళరెడ్డి ఏఈ శ్యామ్ సుందర్ ఇన్‌ఛార్జి తహాశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, ఆర్ఐ నారాయణమ్మ పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఎన్‌హెచ్ 544డి పనులు వేగవంతం చేయాలి : జెసి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో ఎన్‌హెచ్ 544డి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని తాడిపత్రి మండలం తాడిపత్రి, ఆలూరు గ్రామం వద్ద, పుట్లూరు మండలం కొండాపురం గ్రామం వద్ద, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, సింగనమల మండలం నాయనపల్లి, చక్రాయపేట గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్‌హెచ్ 544డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, సింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్‌హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్ లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆయా మండలాల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సిపిఆర్ పై బుధవారం నాడు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సౌజన్య, జిల్లా పోలీస్ యూనిట్ ఆసుపత్రి డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొని సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. విధుల్లో ఉన్నప్పుడు పోలీసు సిబ్బందికే కాకుండా ప్రజలకు సైతం ఒక్కోసారి గుండెపోటు వచ్చి గుండె, ఊపిరితిత్తులు పని చేయకుండా ఆగిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో సిపిఆర్ పద్ధతి ద్వారా మళ్లీ ఈ అవయవాలు పని చేసేలా డెమో నిర్వహించారు. గుండెపోటు వచ్చిందని గుర్తించిన వెంటనే సదరు వ్యక్తి ఛాతిపై రెండు చేతులు ఉపయోగించి ప్రాణాలు ఎలా నిలపవచ్చో అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఆర్ఎస్ఐలు రమేష్ నాయక్, మగ్బుల్, ముస్తఫా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను సమిష్టిగా నివారిద్దాం

ఆర్డీవో శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఉరవకొండ

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలతో మమేకమై వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేద్దామని గుంతకల్లు ఆర్డీవిఓ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన సీజనల్ వ్యాధులకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఎంపీడీవో బివి.రవిప్రసాద్, తహాశీల్దార్ మహబూబ్ బాషా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శంకర్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండ రామిరెడ్డి, గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.గౌస్ సాహెబ్, మండల ల్యాండ్ సర్వేయర్ రత్నాకర్ బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకష్ణ, తదితరులు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో పట్టణంలోని ఐదు సచివాలయాల వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పట్టణంలోని 20 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై ముద్రించిన కరపత్రాలు, పారాసిట్మాల్ మందులను ప్రజలకు పంపిణీ చేశారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా గ్యార్మీ వేడుకలు

ప్రార్థనలు చేస్తున్న ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మహబూబ్ సుబహాని దర్గాలో గ్యార్మీ వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ పి.జగదీష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఒకే చోట ఉండడం ముదావహమన్నారు. ఆయా మతాలకు సంబంధించిన ముఖ్యమైన పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందరూ కలిసిమెలసి హోదాలు మరచి ఒకే చోట భోజనం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అడ్మిన్ డివి.రమణమూర్తి, ఏఆర్ ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవికుమార్, మహబూబ్ బాషా, సిఐలు క్రాంతికుమార్, శ్రీకాంత్, శాంతిలాల్, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, దేవానంద్, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, సరోజ, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.